జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ సోమవారం 5 అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967




# మన అడవులు.. మన ప్రాణాలు.. మన బాధ్యత

**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 4.**ఇందల్వాయి అటవీ రేంజ్ పరిధిలో వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా "మన అడవులు.. మన ప్రాణాలు.. మన బాధ్యత" అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. అటవీ రక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇందల్వాయి రేంజ్ పరిధిలోని ప్రతి సెక్షన్‌లో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అడవులను అక్రమంగా నరికివేసే వారిపై అప్రమత్తంగా ఉండాలని, చెట్లను రక్షిస్తే అవే మన భవిష్యత్‌ను కాపాడతాయని అన్నారు. అడవుల్లోని వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవ చ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అడవులు, వన్యప్రాణుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ర్యాలీలో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, అటవీ సిబ్బంది, గ్రామస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రేంజ్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో అందరూ ఐకమత్యంతో పనిచేయాలని ఆయన సూచించారు.




# తాళ్లరాంపూర్‌లో సాంఘిక బహిష్కరణపై గౌడ సంఘాల ఆగ్రహం

## భూములు లాక్కుంటే అడ్డుకోవడమే నేరమా..?

## గీత కార్మికులు, దళితులకు రక్షణ కల్పించాలి: తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ




# తెలంగాణలో అయ్యప్ప సేవకు నూతన శక్తి



## చిన్ముద్ర సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఏర్పాటు.. సేవా, ధార్మిక కార్యక్రమాల విస్తరణకు నిర్ణయం

**బీర్కూర్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్-- ఆలియాబాద్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఆదివారం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన స్వాములు, గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణలోని సుమారు 12 జిల్లాల నుంచి ప్రతినిధులు సమావేశానికి హాజరై ట్రస్ట్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గ కమిటీలను ఎన్నుకున్నారు.

# గ్రామ అభివృద్ధి కమిటీలను రద్దు చేయాలి

## తాళ్లరాంపూర్ బాధితులకు న్యాయం చేయాలి

## రాజ్యాంగ వ్యవస్థలను కాపాడాలి

## విద్యార్థి సంఘాల ఐక్య వేదిక డిమాండ్

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:**చట్టబద్ధత లేని గ్రామ అభివృద్ధి కమిటీలను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో సమాంతర పాలనా వ్యవస్థలు కొనసాగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాళ్లరాంపూర్ గ్రామంలో పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుని నిజమైన గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పాలని కోరారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**అధికారుల సమక్షంలో సమస్యలు విన్నవించుకునే అవకాశం**

**14 గ్రామ పంచాయతీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**ఎంపీడీవో హెప్సీబా రాణి**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో నేడు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హెప్సీబా రాణి తెలిపారు. మండల పరిధిలోని గ్రామ ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి కామారెడ్డి మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరుకానున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రాల రూపంలో అందజేయవచ్చని ఎంపీడీవో సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, గృహ నిర్మాణం, ఉపాధి, రెవెన్యూ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను స్పష్టంగా వివరించి, అవసరమైన పత్రాలతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించడంతో పాటు, ఆయా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే వేదికపై సంబంధిత అధికారులను కలుసుకునే అవకాశం ప్రజావాణి ద్వారా లభిస్తుందని తెలిపారు. కామారెడ్డి మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని



# ఆర్టీసీ లో యూనియన్ ఎన్నికలు ప్రచారం







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి డిపో లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యు సి, ఎస్ డబ్ల్యూ ఎఫ్, టి డబ్ల్యూ యు,కూటమి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం లో ఆర్టీసీ ని విలీనం చేయాలనీ ఉద్యోగుల చిరకాల కోరిక అయినా విలీనం కేవలం ప్రభుత్వం మాత్రమే చేస్తుంది. కాబట్టి బాణం గుర్తుకు ఓటువేసి ప్రభుత్వం బలపరిచిన కూటమి ని గెలిపించాలని తెలిపినారు. కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు అశ్వత్తమ రెడ్డి, జక్కుల మల్లేశం గౌడ్, వీరాంజనేయులు, రమేష్, మలహరి,నరేష్ చందర్,ప్రేమ్ కుమార్, సీతారాం లు, జి ఎస్ నారాయణ, సంగారెడ్డి, రంజిత్ రెడ్డి, గోపాల్,ప్రసాద్ శ్రీనివాస్, దత్తాద్రి, మనోహర్, కాలేబ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్కల్ పాఠశాలకు బల్లల పంపిణీ





**డాక్టర్ పైడి ఎల్లారెడ్డి**

**సదాశివనగర్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మర్కల్ ప్రైమరీ పాఠశాలకు విద్యార్థుల అవసరాలను తెలుసుకొని చదువుకొని రాసుకునే విధంగా అనువుగా ఉండేందుకు విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండకుండా డాక్టర్ పైడి ఎల్లారెడ్డి సొంత డబ్బులతో మర్కల్ పాఠశాల విద్యార్థులకు బెంచీలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పైడి ఎల్లారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సూరంపల్లి ప్రభాకర్ గత వారం రోజుల క్రితం పరమవదించారు వారి కుటుంబానికి ఆర్థికంగా కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆదేశానుసారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు.

## 108 అంబులెన్స్ లో మహిళ సుఖ ప్రసవం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 4** లింగంపేట మండలంలోని పోతాయిపల్లికి చెందిన సావిత్రికి ఆదివారం పుటినొప్పులు రావడంతో 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి ఆమెని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది అంబులెన్స్ లో సుఖ ప్రసవం చేశారు ప్రసవం చేశారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది చెప్పారు ఈఎంటి అనిల్, పైలట్ రోహిత్ లను కుటుంబ సభ్యులు అభినందించారు.

## ఉమ్మడి జిల్లా వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలు



**ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాల బాలికల ఎంపికలు**

**సెక్రెటరీ సత్యనారాయణ**

**సదాశివనగర్, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలబాలికల వాలీబాల్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 19 సెక్రెటరీ సత్యనారాయణ. ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ బాలికల వాలీబాల్ సెలక్షన్స్ ఈనెల 6న మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలిగోట్ గ్రామం జక్రాన్ పల్లి మండలం నందు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా బాలురకు అదే రోజు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల బాలుర కామారెడ్డి యందు నిర్వహించడం జరుగుతుంది. కావున సెలక్షన్స్ లో పాల్గొనే క్రీడాకారులు 01/01/2008 తరువాత జన్మించిన వారు ఉండాలి కళాశాల బోనఫైడ్ సర్టిఫికెట్ తో నేరుగా మధ్యాహ్నం 02 గంటలకు సెలక్షన్స్ నిర్వహించే దగ్గర పాల్గొనాలని ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సత్యనారాయణ. అన్నారు.

## గ్రామాలలో సోలార్ సిసి కెమెరాలు ప్రారంభం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 4** లింగంపేట మండలంలోని అయ్యప్పలి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ ఆదివారం ప్రారంభించారు సీసీ కెమెరాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు భద్రతకు దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోకుల్ సాయిరాం యాదవ్, సర్పంచ్ గోనే లింగం కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 4** లింగంపేట మండలంలోని భవానిపేట గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టినట్లు సర్పంచ్ ఆకుల సురేందర్ తెలిపారు, ఉపాధి హామీ పథకం ద్వారా ఈ పనులు కొనసాగుతున్నాయని ఫీల్డ్ అసిస్టెంట్ పవన్ కుమార్ పేర్కొన్నారు, గ్రామంలో డ్రైనేజీ నీరు, వెళ్లేచోట బోరుబావుల, వద్ద ఈ ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మించి భూగర్భ జలాలను పెంపొందించేందుకు కృషి చేయాలని వారు సూచించారు.

## కులవృత్తికి జీవం పోస్తున్న యువకుడు



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 4** లింగంపేటకు చెందిన యువకుడు కుమ్మరి రవి కిషోర్ తన కులవృత్తిని జీవనాధారంగా ఎంచుకున్నారు ఆధునిక పోకడల వల్ల సంప్రదాయాలు తగ్గుముఖం పడుతున్న ఈ యువకుడు తన కులవృత్తిని జీవనాధారంగా ఎంచుకున్నాడు చక్రంపై బంకమట్టితో కుండలను తయారు చేస్తూ పూర్వీకుల కళను ఆయన కొనసాగిస్తున్నారు కష్టాన్ని నమ్ముకొని మట్టి పాత్రలకు జీవం పోస్తున్న రవి కిషోర్ పనితనం పలువురుని ఆకట్టుకుంటుంది,

## రైతులకు తప్పని తిప్పలు



**సదాశివనగర్, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో రైతుల పాలిట కరెంట్ శాపంగా మారింది అప్పు చేసి రైతులు వేసిన పంటలు అంతంతమాత్రంగా ఉండగా కరెంటు కష్టాలతో పంటలు ఎండుతున్నాయి రేపు మాపు పంటలు చేతికి వచ్చే సమయంలో కరెంటు రైతులను కష్టాల్లో నెట్టుతుంది రైతులకు కరెంటు లేక పంటలు ఎండుతున్నాయి పంటలకు కరెంటు ఇచ్చి రైతులను అందుకోవాలని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినికి సన్మానం





**మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన విద్యార్థినికి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సన్మానం చేశారు.రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టాంకరి రాజేందర్ కూతురు శ్రీజ కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా, ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...! కష్టపడి చదివి మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని పట్టుదల, కృషి అభినందనీయమని కొనియాడారు. సాధించిన ఈ గొప్ప విజయం పోసానిపేట్ గ్రామానికే కాకుండా మొత్తం కామారెడ్డి జిల్లాకే గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు పూర్తి చేసి, సమాజానికి ఉత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణలో అయ్యప్ప సేవకు నూతన శక్తి

**చిన్ముద్ర సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఏర్పాటు.. సేవా, ధార్మిక కార్యక్రమాల విస్తరణకు నిర్ణయం**



**బీర్కూర్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్--ఆలియాబాద్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఆదివారం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన స్వాములు, గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణలోని సుమారు 12 జిల్లాల నుంచి ప్రతినిధులు సమావేశానికి హాజరై ట్రస్ట్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గ కమిటీలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంతో పాటు భక్తులను మరింత ఐక్యం చేసేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో శబరిమలలో కొనసాగుతున్న మహా అన్నదాన కార్యక్రమంపై ప్రత్యేకంగా చర్చించారు. అయ్యప్ప భక్తులకు నిరంతర సేవలు అందించేలా అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. అదేవిధంగా భవిష్యత్తులో సేవా, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను మరింత పెద్ద ఎత్తున చేపట్టాలని ప్రతినిధులు తీర్మానించారు.

**నూతన రాష్ట్ర కార్యవర్గం**

తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా వెంకటేష్ గురుస్వామి (చింతల్), గౌరవ అధ్యక్షులుగా వేణుగోపాలరావు గురుస్వామి (జీడిమెట్ల), అధ్యక్షులుగా బొబ్బర్ల సురేష్ స్వామి (మేడ్చల్) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుత్త చంద్రశేఖర్ గురుస్వామి (ఖమ్మం), కోశాధికారిగా పృథ్వీ స్వామి (హైదరాబాద్) బాధ్యతలు స్వీకరించారు.ఉపాధ్యక్షులుగా బుర్ల శ్రీనివాస్ (భద్రాద్రి కొత్తగూడెం), ఆకుల వెంకటేష్ (మేడ్చల్), కంచోజు సత్యనారాయణ (నిజామాబాద్), మంత నరేంద్ర చారి (సిద్దిపేట్) ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా అమరేంద్ర చారి (సంగారెడ్డి), వెల్ది నాగరాజు (వరంగల్), ప్రాంతీయ కార్యదర్శులుగా నరసింహారావు (ములుగు), పల్లె నిఖిల్ (నిజామాబాద్), నాల్ల నరసింహారావు (మహబూబాబాద్), మణిపుత్ర మహేష్ నియమితులయ్యారు. వాలంటరీ కమాండెంట్‌గా పోతురాజుల వెంకట్రావు (భద్రాద్రి కొత్తగూడెం), పి ఆర్ ఓ గా శేఖర్ స్వామి (భద్రాద్రి కొత్తగూడెం) బాధ్యతలు చేపట్టారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శంకర్ స్వామి, వంగరి గోపి, సోమిరెడ్డి, సాయం శ్రీనివాసరావు, నటరాజ్ స్వామి, శ్రీకాంత్ శర్మ, జుంజునూర్ బాబురావు, శ్రీనివాసరావు, శ్రీపతి నరసింహారావు, టీ . కృష్ణ, కంచనపల్లి నగేష్, కే. రవీందర్, రామ్ చందర్, నల్ల మాస రవికుమార్, కమ్మరి రాజు, ఇర్ప రాజు, కానూరి దేవిదాస్, సాయి స్వామి తదితరులు ఎన్నికయ్యారు.

**ఘనంగా పాల్గొన్న ప్రముఖులు**

సమావేశానికి ముఖ్య అతిథులుగా రుద్ర కోటేశ్వరరావు, పైలా ఆది మోహన్ రెడ్డి, కర్క సిద్దు, బ్యాల ఈశ్వరయ్య, అనంతరావు, బాలు లెంకల, వైకుంఠరావు, పిట్ట శ్రీహరి, చంటి గురుస్వామి, వాక చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. చిన్ముద్ర కుటుంబ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ట్రస్ట్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప భక్తులను ఏకతాటిపైకి తీసుకువచ్చి సేవా కార్యక్రమాలను బలోపేతం చేయాలని సంకల్పించింది. సేవ, ధర్మం, ఆధ్యాత్మికతను ప్రధానంగా చేసుకుని అయ్యప్ప భక్తులకు మరింత విస్తృతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. గురుస్వాముల మార్గదర్శకత్వంలో భక్తుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ శబరిమలతో పాటు తెలంగాణలోనూ వివిధ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సమావేశంలో ఆకాంక్షించారు.

# మన అడవులు.. మన ప్రాణాలు.. మన బాధ్యత








**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 4.** ఇందల్వాయి అటవీ రేంజ్ పరిధిలో వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా “మన అడవులు.. మన ప్రాణాలు.. మన బాధ్యత” అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. అటవీ రక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇందల్వాయి రేంజ్ పరిధిలోని ప్రతి సెక్షన్‌లో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అడవులను అక్రమంగా నరికివేసే వారిపై అప్రమత్తంగా ఉండాలని, చెట్లను రక్షిస్తే అవే మన భవిష్యత్‌ను కాపాడతాయని అన్నారు. అడవుల్లోని వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అడవులు, వన్యప్రాణుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ర్యాలీలో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, అటవీ సిబ్బంది, గ్రామస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రేంజ్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో అందరూ ఐకమత్యంతో పనిచేయాలని ఆయన సూచించారు.

## కురుమ జిల్లా నూతన కమిటీ ఎన్నిక




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా నూతన కురుమ యువ చైతన్య జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు గా చెట్కూరి రజినీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్, అంబల సాయి నిఖిల్, జీవియం విఠల్, ప్రధాన కార్యదర్శి చిన్న రవ్వ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల గంగాధర్, నార్ల మల్లేష్ , కోశాధికారి కందూరి ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి అనిల్, కార్యదర్శి రెడ్డి మల్లేష్,చెట్కూరి ప్రణీత, సలహాదారులని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమల హక్కుల కోసం పోరాడాలని విద్యా, ఉపాధి ,రాజకీయంగా ఎదగాలని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలతో పనిచేయాలని వారి వారసత్వని కొనసాగించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే రవి కుర్మా, కన్వీనర్ కొండే శ్రీకాంత్ కురుమ వ్యవస్థాపకులు చెట్టె భాస్కర్, గంగాధర్, గర్గుల బాబు, ధరణి శ్రీను, కొండ మధు కురుమ సభ్యులు పాల్గొన్నారు.

## కవల శిశువుల వైద్యానికి రూ.45,400 ఆర్థిక సాయం



**బీద కుటుంబానికి అండగా నిలిచిన సమాజ సేవకుడు సీతలే రమేష్**

**బీర్కూర్, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** వర్ని మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన తిప్పరాం ఆనంద్ గౌడ్ కవల పిల్లలు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సమాజ సేవకుడు, సేవా కార్యక్రమాల్లో ముందుండే సీతలే రమేష్ స్పందించి ఆర్థిక సహాయం అందించారు. జలాల్పూర్ గ్రామానికి చెందిన స్నేహితులు సీతలే రమేష్‌కు విషయం తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించారు. తన వాట్సాప్ స్టేటస్ ద్వారా విషయం తెలియజేసి దాతల నుంచి నిధులు సేకరించారు. అనంతరం జలాల్పూర్ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ బంధువులకు రూ. 45,400 నగదును అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తనవంతు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న సీతలే రమేష్‌ను గ్రామస్థులు అభినందించారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సమాజ సేవకుడు సీతలే రమేష్‌తో పాటు బుర్గా శంకర్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా సీతాయిపల్లి

**దుర్గామాత ఉత్సవాలకు ముస్లిం సర్పంచ్ రూ.15 వేల విరాళం**

**గాంధారి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి)** మతసామరస్యానికి ప్రతీకగా గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామం నిలుస్తోంది. కులమతాలకు అతీతంగా గ్రామస్తులు అన్ని పండుగలను కలిసిమెలిసి నిర్వహించుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో నిర్వహించనున్న దుర్గామాత ఉత్సవాలకు ముస్లిం సోదరుడైన గ్రామ సర్పంచ్ పఠాన్ అంజద్‌ఖాన్ ఆర్థిక సహాయం అందించి సోదరభావాన్ని చాటుకున్నారు.నవజవాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహ ఏర్పాటు నిమిత్తం గ్రామ సర్పంచ్ పఠాన్ అంజద్‌ఖాన్ స్వయంగా రూ.15 వేల ఆర్థిక విరాళాన్ని అందజేశారు.మతాలతో సంబంధం లేకుండా గ్రామంలో నిర్వహించే పండుగలకు సర్పంచ్ అంజద్‌ఖాన్ అందిస్తున్న సహకారాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగలను నిర్వహించుకోవడం ద్వారా గ్రామంలో మతసామరస్యం, సోదరభావం మరింత బలపడుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు.దుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ బచావో - దేశ్ బచావో ఈసీ జ్ఞానేష్ కుమార్ ని వెంటనే తొలగించాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి ఆదేశాల సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఏకపక్షంగా తొలగించి, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ, అధికార బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ (ఈసీ ) జ్ఞానేష్ కుమార్ చర్యలకు వ్యతిరేకంగా ఈ భారీ ర్యాలీ నిర్వహించాము.

**ఈ నిరసన కార్యక్రమాన్ని:**





సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోండ్ల గోవర్ధన్ మాజీ మండల అధ్యక్షులు భాకారం రవి సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు అనుబంధ సంఘాల నాయకులందరం కలిసి భారీ ఎత్తున విజయవంతం చేశారు

# క్రికెట్ టోర్నమెంట్‌లో గోప్యతండా క్రీడాకారుడి సత్తా

**బెస్ట్ బౌలర్‌గా ఎస్కే నిజాముద్దీన్..**

**ఫైనల్‌లో రన్నరప్‌గా నిజామాబాద్ జిల్లా జట్టు**

**సిరికొండ ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర తురక కష సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల పరిధిలోని క్రీడాకారులతో సిరిసిల్ల జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లా క్రికెట్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచింది. హోరాహోరీగా సాగిన పోటీల్లో ఫైనల్‌కు చేరుకున్న నిజామాబాద్ జిల్లా జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం గోప్యతండాకు చెందిన ఎస్కే నిజాముద్దీన్ అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకుని టోర్నమెంట్ బెస్ట్ బౌలర్గా ఎంపికయ్యారు. ఆయనతో పాటు ఎస్‌డీ హైదర్, ఎస్‌డీ అఫ్జల్ కూడా నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున ప్రతిభ కనబరిచారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌డీ మౌలానా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కే కరీం ఆధ్వర్యంలో జిల్లా జట్టు టోర్నమెంట్‌లో పాల్గొంది. జట్టు కెప్టెన్‌గా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీం, వైస్ కెప్టెన్‌గా జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ రహీమ్ వ్యవహరించారు. జట్టులో ఎస్కే నిజాముద్దీన్, ఎస్‌డీ హైదర్, ఎస్‌డీ అఫ్జల్, హాజీ, చోట హాజీ, అఫ్జల్, నజీర్ తదితర



క్రీడాకారులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా క్రికెట్ జట్టుకు తురక కష సంక్షేమ సంఘం భీమ్‌గల్ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సహకారదారుడిగా అండగా నిలిచారు. ఈ టోర్నమెంట్‌ను యామిన్ పాషా, అడ్వకేట్, మహమ్మద్, అడ్వకేట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షరీఫ్ తదితరులు నిర్వహించారు. టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచిన నిజామాబాద్ జిల్లా జట్టును, ముఖ్యంగా బెస్ట్ బౌలర్‌గా నిలిచిన గోప్యతండాకు చెందిన ఎస్కే నిజాముద్దీన్‌ను పలువురు అభినందించారు.గోప్యతండాకు చెందిన యువ క్రీడాకారుడు జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో తన ప్రతిభను చాటుకుని బెస్ట్ బౌలర్‌గా నిలవడం పట్ల గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# కొండాపూర్ కార్నల్ తాండ మధ్య రోడ్డు మరమ్మతుల పనులు ప్రారంభం





**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామం నుంచి కర్నాల్ తండా వరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలక కారణంగా కొండాపూర్ నుంచి కార్నల్ తండా వరకు రహదారి దెబ్బతిని, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రోడ్డు మరమ్మతు పనులను ఈరోజు ప్రారంభించారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి సహకారంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మతు పనులను చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముసీనగర్ గ్రామ సర్పంచ్ పిపావత్ లస్కర్ ముసిర్ నగర్ ఉప సర్పంచ్ ధోని మోహన్ మెట్టుమర్రి తండా సర్పంచ్ కేతావత్ తిరుపతి గడ్డమీద తండా సర్పంచ్ కేతావత్ రామ్ సింగ్,ముసీనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ ముషీర్ నగర్--మెట్టుమర్రి తండా మాజీ సర్పంచ్ కేతావత్ బాల్ సింగ్ , వివిధ గ్రామాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు.

# శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోశాలలకు పండ్లు, దాణా అందజేత

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)** : శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోశాలలో ఆవులకు పండ్లు, దాణా పంపిణీ చేశారు. ఆదివారం దాస్ నగర్ లోనీ లక్ష్మీ నరసింహస్వామి గోశాలలో 30 తట్టలు, 30 డజన్ల అరటి పండ్లు, 50 కిలోల దాణా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా గోశాలలో ఆవులకు పండ్లు, దాణా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రంలో ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్, నరోత్తం రెడ్డి, రామ్మోహన్, మధు, పవన్, రాజు, చిట్టిమిల్ల రాజేశ్వర్, రంజిత్ ఫ్యామిలీ, శ్రీకర్,విజయ్ వర్ధన్ తదతరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఊర పండగ





**డిచ్‌పల్లి అక్టోబర్ 4** డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామంలో ఆదివారం ఊర పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఊరేగింపులు, డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య బోనాలు సమర్పించారు. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ బొల్లారం జనార్ధన్, సభ్యులు కొండా సత్యం, గొల్ల రాజు, గంగాధర్, భూషణ్, సాత్విక్, ముల్కా సువర్ణ వెంకట్, ఉప సర్పంచ్ కొండ మురళి, గ్రామ పెద్దలు రాజేశ్వర్, నరసింమ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడిగా ఏలేటి రాజేశ్వర్



**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 4** ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడిగా ఏలేటి రాజేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ కార్యవర్గ సభ్యులుగా అవాల శ్రీధర్ సెక్రటరీ, గోపి రాము కోశాధికారి, లోక సుభాష్ జాయింట్ సెక్రటరీ, నేర జువ్వన్న ఉపాధ్యక్షుడు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కట్ట మహేష్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా కుల సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)** : నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటి ఎన్నికలు ముగిసాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని హరి చరణ్ మార్వాడి స్కూల్ లో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. జిల్లాలో 9823 మంది సభ్యులు ఉన్న నిజామాబాద్ రెడ్ క్రాస్ సోసైటిలో కేవలం 1552 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకు న్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నిక కు పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన ఓటు వేసేందుకు మాత్రం సభ్యులు ఆసక్తి చూపలేదు. హోరా హోరిగా జరిగిన ఎన్నికల్లో రెండు ప్యానల్ నుంచి 29 మంది బరిలో ఉండగా జోరుగా ప్రచారం జరిగిన ఓటర్లను పోలింగ్ కేంద్రానికి రప్పించడంలో పోటి దారులు విఫలమయ్యారు. కొత్తగా నమోదు చేసుకున్న వారు కూడా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపలేదు అని తెలిసింది. ఉదయం నుంచి జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింద ని ఎన్నికల అధికారి, డి సి ఓ శ్రీనివాస్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం కౌంటింగ్ ప్రారంభించామని రాత్రి వరకు ఫలితాలు ప్రకటిస్తామని అన్నారు.



# యునైటెడ్ నిజామాబాద్ జిల్లా ఆర్చరీ సెలక్షన్ - స్టేట్ మీట్ కు ఎంపిక

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :**దసీనియర్ మెన్, ఉమెన్ జిల్లా సెలక్షన్-కమ్-టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అయినటువంటి ఈగ సంజీవరెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులు పట్టుదల శ్రద్ధతో ఆటను శిక్షణ పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు. అలాగే జపాన్ లో జరుగుతున్నటువంటి ఆసియా కప్ టోర్నమెంట్లో అర్చరి క్రీడాకారులు అద్భుతమైన ఆటలు ప్రదర్శించి పథకాలు సాధించారాని వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడలో రాణించాలని ఆయన క్రీడాకారులు సూచించారు. అలాగే ఈనెల 8 నుండి 14 వరకు హైదరాబాదులో జరిగే అర్చరి ఐపిఎల్ లో గవర్నమెంట్ కు క్రీడాకారులు ఆ టోర్నమెంట్ను వీక్షించడానికి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తారని క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రపంచ నలుమూలల నుండి ఈ ఐపీఎల్ కు విలువిద్య క్రీడాకారులు వస్తున్నారని ఆయన తెలిపారు. కోచ్ రవీందర్ మాట్లాడుతూ ఈ ఎంపికల్లో 1 నుండి 4 వ స్థానం సాధించిన క్రీడాకారులు 11న జరిగే రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలో తప్పకుండా విజయం సాధిస్తామని ఆయన అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన మోపాల్ సర్పంచ్ రవీందర్ క్రీడాకారుల



ఉద్దేశించి మాట్లాడుతూ పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధ్యమేనని భారతదేశం తరఫున ఆడాలన్న ఆకాంక్ష ఉంటే తప్పకుండా సాధ్యమవుతుందని ఆయన క్రీడాకారులను సూచించారు. రికర్వ్ ఉమెన్ లో కే.సింధుజా, నిఖిత, ఇందు,వర్షిత మొదటి నాలుగు స్థానాల్లో నిలిచారు. రికర్వ్ మెన్



విభాగంలో మొదటి నాలుగు స్థానాల్లో అనుదీప్, రుత్విక్, నవీన్, స్నేహిత్ లు గెలుపొందారు. కాంపౌండ్ మెన్ లో బకారం రాహుల్,కొర్వా అనిరుత్, బి.సురేష్ చౌదరి, డి.చైతన్య ప్రసాద్ లు గెలుపొందారు. ఇండియన్ రౌండ్ బాయ్స్ గా డి.దీక్షిత్ రెడ్డి, ఈ.అరవింద్, యం.శ్రీధర్, రెహాన్, ఇండియన్ రౌండ్ గర్ల్స్ గా జె.లైలా, డి.అశ్విని, యన్.ప్రీతి, జె.సుమిత్రలు నిలిచారు. ఈ నెల 11న జరిగే హైదరాబాద్ లో జరిగే స్టేట్ మీట్ లో నిజామాబాద్ జిల్లా తరపున పాల్గొంటారు. ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి,?ఫిట్ నెస్ సెంటర్ చైర్మన్ నవనీత్ రెడ్డి, రవీందర్, ప్రతాప్, దాస్, పిర్యా, నవీన్, ప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కమిటీలను రద్దు చేయాలి

**తాళ్లరాంపూర్ బాధితులకు న్యాయం చేయాలి**
**రాజ్యాంగ వ్యవస్థలను కాపాడాలి**
**విద్యార్థి సంఘాల ఐక్య వేదిక డిమాండ్**



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:**చట్టబద్ధత లేని గ్రామ అభివృద్ధి కమిటీలను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో సమాంతర పాలనా వ్యవస్థలు కొనసాగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాళ్లరాంపూర్ గ్రామంలో పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుని నిజమైన గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పాలని కోరారు.

ఈ మేరకు ఆదివారం తాళ్లరాంపూర్‌లోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, బీవీఎం, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కమిటీల బాధితులకు అండగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు గ్రామ అభివృద్ధి కమిటీల వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**ప్రజాప్రతినిధులు స్పందించాలి**

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కర్క గణేష్, బీవీఎం రాష్ట్ర సమన్వయకర్త శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే గ్రామ అభివృద్ధి కమిటీల వ్యవస్థకు మద్దతుగా నిలవడం సమంజసం కాదన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు తాళ్లరాంపూర్ ఘటనపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

తాళ్లరాంపూర్ బాధితుల ఆర్తనాదాలు ఎంపీ ధర్మపురి అరవింద్, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినిపించడం లేదా అని వారు ప్రశ్నించారు.

**సమాంతర పాలనకు అడ్డుకట్ట వేయాలి**

ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ గ్రామీణ, నిర్మల్ ప్రాంతాల్లో గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో సమాంతర పాలనా వ్యవస్థలు కొనసాగుతున్నప్పటికీ రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు చూస్తూ ఊరుకోవడం సరికాదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందన్నారు.గ్రామ అభివృద్ధి కమిటీలపై నమోదైన కేసుల్లో ఇప్పటివరకు న్యాయపరమైన దర్యాప్తు పూర్తిచేసి అభియోగపత్రాలు దాఖలు చేయకపోవడం పోలీసుల వైఫల్యమేనని విమర్శించారు. గ్రామ అభివృద్ధి కమిటీల అకృత్యాలు, ఆగడాలకు అడ్డుకట్ట వేసి బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

**కేంద్ర మాజీ మంత్రికి వినతిపత్రం**

తాళ్లరాంపూర్ గ్రామ అభివృద్ధి కమిటీల బాధితుల మానవ హక్కులను పరిరక్షించాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల్‌చారికి విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి, సమస్యను రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పోలీసు మహా దర్శకుడితో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు రఘురామ్‌నాయక్, బీవీఎం రాష్ట్ర సమన్వయకర్త శ్రీధర్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రీదీప్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుబోధ్, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, నాగరాజు, గ్రామ అభివృద్ధి కమిటీ బాధితులు నారాయణగౌడ్, సుదర్శన్, నర్సాగౌడ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నం.25ను తక్షణమే రద్దు చేయాలి

**ప్రభుత్వ విద్యను బలహీనపరిచే నిర్ణయాలను ఉపసంహరించాలి:**
**పీఆర్టీయూ ఏర్గట్ల మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్**

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పేరుతో తీసుకొచ్చిన జీవో నం.25ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని పీఆర్టీయూ ఏర్గట్ల మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యను మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని ఉపాధ్యాయ పోస్టులను తగ్గించడం వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 20, 30, 40 మంది విద్యార్థులు ఉన్న హైస్కూళ్లలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు, ఇతర పోస్టులు ఉండే అవకాశం ఉన్నప్పుడు, 60 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను ఎలా అందించగలరని ఆయన ప్రశ్నించారు. ప్రతి హైస్కూల్‌కు సమీపంలోని ప్రాథమిక పాఠశాలలే ప్రధాన విద్యార్థి వనరుగా ఉన్నాయని, అలాంటి ప్రాథమిక పాఠశాలల్లో విద్యకు బలమైన పునాదులు వేయాల్సిన సమయంలో ఉపాధ్యాయ పోస్టులను తగ్గించడం సరికాదన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఉన్న అధికారంతో పోస్టులను కుదించే విధానాన్ని పీఆర్టీయూ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మరోవైపు పునాది స్థాయి విద్యపై దృష్టి పెట్టాల్సిన ఉపాధ్యాయులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం కార్యక్రమాల పేరుతో తనిఖీల భారం పెంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఒకవైపు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే, మరోవైపు ఉపాధ్యాయ పోస్టులను తగ్గించడం ఏ రకమైన విద్యా సంస్కరణ అని ఆయన ప్రశ్నించారు. పిల్లల సంఖ్యను లెక్కపెట్టి ఉపాధ్యాయులను తగ్గిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఎలా సాధ్యమవుతుందని అన్నారు. ఇది హేతుబద్ధీకరణ కాదని, ప్రభుత్వ పాఠశాలలపై కోత విధించే విధానంగా మారుతోందని విమర్శించారు.దప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా పోస్టులను పెంచాలని, ఉపాధ్యాయులపై ఉన్న బోధనేతర పనిభారాన్ని తగ్గించాలని కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన సమయంలో ఉపాధ్యాయ పోస్టులను కుదించడం కొమ్మను నరికి చెట్టుకు నీళ్లు పోసినట్లేనని అన్నారు. ప్రభుత్వం తక్షణమే జీవో నం.25ను రద్దు చేసి, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయమైన ఉపాధ్యాయ నియామక విధానాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించి, బలోపేతం చేసేందుకు పీఆర్టీయూ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.



## చందూర్ ఎత్తిపోతల పథకంతో రైతులకు సాగునీరు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :** చందూర్ మండలంలోని కారేగాం తండా పరిధిలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన చందూర్ ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతన్నల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చందూర్ ఎత్తిపోతల పథకం ద్వారా మండల పరిధిలో దాదాపు 3120 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని చేపట్టారు. ముఖ్యంగా వర్షాధారంగా వ్యవసాయం చేస్తున్న మెట్ట ప్రాంత రైతులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది.పథకంలో భాగంగా కారేగాం తండా పరిధిలోని 1200 ఎకరాల లక్ష్య విస్తీర్ణంలో ప్రస్తుతం సుమారు 300 ఎకరాల మెట్ట భూములకు సాగునీరు అందుతోంది. దీంతో ఎండిపోతున్న పంటలకు నీరు అందడంతో రైతులకు ఎంతో ఊరట లభించింది. ఎన్నో సంవత్సరాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు తమ పంటలను కాపాడుకునే అవకాశం ఏర్పడింది. మెట్ట ప్రాంతాలకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ?తమ సాగు అవసరాలను గుర్తించి చర్యలు తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డికి రైతన్నల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కారేగాం తండా సర్పంచ్ డా. రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న మా మెట్ట భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందడం ఎంతో సంతోషంగా ఉంది. మా పంటలకు నీరు అందించి రైతుల సాగుకు భరోసా కల్పించిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి రైతన్నల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలని పేర్కొన్నారు. చందూర్ ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మరింత విస్తీర్ణంలో సాగు పెరిగి,మెట్ట ప్రాంత రైతుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు అందడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బూత్ అధ్యక్షులు వసంత్ రావు, మెట్ట ప్రాంత రైతులు సర్దార్,రమేష్ ప్రతాప్, నారాయణ, రాములు, సంతోష్, విట్టల్ పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు పోస్టర్ల ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి) :**సంస్కార భారతి ఇందూరు మహానగర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఇందూరు జిల్లాలో ఈ నెల 10 నుంచి 18వ తేదీవరకు కలిసిమెలిసి ఆడుదాం మన సంస్కృతి చాటుదాం అని నినాదంతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత మంచ్ కళ సంయోజక్ బెజుగం శ్రీనివాస్ వచ్చి బతుకమ్మ సంబరాల పోస్టర్ ను సత్యనారాయణ స్వామి ఆలయం బోర్గం లో ఆవిష్కరించారు. ఇందూరు జిల్లాలో వివిధ ప్రాంతాలలో బతుకమ్మ సంబరాలు వీధివీధిన పల్లెటూర్లలో కూడా మహిళలకు ఉత్తమ బతుకమ్మ బహుమతి, ఉత్తమ బతుకమ్మ పాట బహుమతి ఆటలు పాటలు చిరస్థాయిగా తరతరాలకు నిలిచి ఉండేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజకుమార్ సుబేదార్, ప్రధాన కార్యదర్శి సముద్రాల మాధురి, మాతృ శక్తి కన్వీనర్ వరలక్ష్మి, నాగుర్తి శంకర్, కెవి.రమణాచారి, బెజగం శ్రీకాంత్, ప్రచార ప్రముఖ్ సాయ రెడ్డి, అవన్ కుమార్, రామ శేషు, నాగనాథ్ గుప్త, శ్రీలత, తులసి, రజిత, శశిరేఖ పాల్గొన్నారు.

## తడపాకల్ వాసికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:**మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన జక్కుల గంగా ప్రసాద్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి ఉజ్వల భవిష్యత్తుకు అందించిన విశిష్ట సేవలను గుర్తించి ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. విద్యా వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తు కోసం చేసిన కృషికి గుర్తింపుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల తడపాకల్ గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జక్కుల గంగా ప్రసాద్‌కు అక్టోబర్ 5న నిర్వహించే సన్మాన కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# తాళ్లరాంపూర్‌లో సాంఘిక బహిష్కరణపై గౌడ సంఘాల ఆగ్రహం

**భూములు లాక్కుంటే అడ్డుకోవడమే నేరమా..?**

**గీత కార్మికులు, దళితులకు రక్షణ కల్పించాలి: తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ**

**ప్రజాజ్యోతి, బాల్కొండ ప్రతినిధి,అక్టోబర్ 4:** మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులు, దళిత గీత కార్మికులపై దాడులు, సాంఘిక బహిష్కరణకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మోకుదెబ్బ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. భూముల వివాదం నేపథ్యంలో గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలపై ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు.హైదరాబాద్‌లోని మోకుదెబ్బ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు తాళ్లరాంపూర్ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గౌడ కులస్తులు, దళిత గీత కార్మికులపై దాడులు, బెదిరింపులు, సాంఘిక బహిష్కరణలు జరుగుతున్నా బాధ్యులపై తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆరోపించారు.

**భూమి హద్దుల వివాదమే ప్రధాన కారణం**

తాళ్లరాంపూర్ గ్రామ శివారులోని సర్వే నంబరు 67లో గౌడ కులస్తులు సుమారు 35 ఏళ్ల క్రితం 4.5 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేసి, అందులో కొంత భాగంలో ఈత చెట్లను పెంచుకుంటున్నారని నాయకులు తెలిపారు. పక్కనే ఉన్న సర్వే నంబరు 66లోని భూమి విక్రయం సందర్భంగా సర్వే నంబరు 67లోని భూమిపై వివాదం ఏర్పడిందన్నారు.
ఈ విషయంపై గౌడ కులస్తులు రెవెన్యూ అధికారులను ఆశ్రయించగా, అధికారులు భూమిని కొలిచి హద్దులు నిర్ణయించి ఇచ్చారని తెలిపారు. అనంతరం ఇరువర్గాల మధ్య హద్దు గుర్తుగా కందకం ఏర్పాటు చేసుకున్నప్పటికీ, ఆ హద్దులను తొలగించి గౌడ కులస్తుల భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు.

**ఈత చెట్ల నరికివేత.. సాంఘిక బహిష్కరణ ఆరోపణలు**

గౌడ కులస్తులకు చెందిన తాటి, ఈత చెట్లను గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో పలుమార్లు నరికివేశారని సంఘాల నాయకులు ఆరోపించారు. అంతేకాక గ్రామ మైకులో సాంఘిక బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. ఆధునిక సమాజంలోనూ కులం పేరుతో ప్రజలను సామాజికంగా వెలివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.



**పోలీసు, ఎక్సైజ్ సిబ్బందిపైనా దాడుల ఆరోపణలు**

ఘటనలను చిత్రీకరించేందుకు వెళ్లిన పాత్రికేయులపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని నాయకులు ఆరోపించారు. అలాగే ఏర్గట్ల పోలీసు స్టేషన్‌పై దాడి చేసి పోలీసు అధికారులు, సిబ్బందిపై దాడులు చేశారని తెలిపారు. ఈత చెట్ల నరికివేతపై విచారణకు వెళ్లిన ఎక్సైజ్ అధికారులు, సిబ్బందిపైనా దాడి జరిగినట్లు పేర్కొన్నారు.గౌడ మహిళలు శ్రీరామ నవమి సందర్భంగా ఆలయానికి వెళ్లిన సమయంలో వారిపై దాడి చేసి ఆలయం నుంచి బయటకు పంపించారని కూడా ఆరోపించారు. గౌడ భవనంలో సమావేశం జరుగుతున్న సమయంలో పెద్ద సంఖ్యలో వచ్చి దాడికి పాల్పడి వాహనాలను ధ్వంసం చేశారని, ఈ సమయంలో అదనపు పోలీసు బలగాలు వచ్చి బాధితులను రక్షించాయని తెలిపారు.

**రెండేళ్లు గడిచినా చర్యలు లేవని ఆరోపణ**

ఇన్ని ఘటనలు జరిగి రెండేళ్లు గడుస్తున్నా దాడులకు పాల్పడిన వారిపై అరెస్టులు, అభియోగపత్రాల దాఖలు వంటి చర్యలు జరగలేదని సంఘాల నాయకులు ఆరోపించారు. తాజాగా మళ్లీ గౌడ కులస్తులు, దళిత గీత కార్మికులపై సాంఘిక బహిష్కరణ కొనసాగుతోందని, కిరాణా దుకాణాలు, హోటళ్లు, క్షౌరశాలలు తదితర సేవలకు దూరంగా ఉంచుతున్నారని తెలిపారు.

**పోలీసు అధికారులపై బదిలీ డిమాండ్**

బాధితులు న్యాయం కోసం ఆర్మూర్ సహాయ పోలీసు కమిషనర్‌ను ఆశ్రయించినప్పుడు చేసిన వ్యాఖ్యలు తమను తీవ్రంగా కలచివేశాయని నాయకులు పేర్కొన్నారు. కేసులను ఉపసంహరించుకుని రాజీ పడాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. బాధితులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న స్థానిక పోలీసు అధికారులను వెంటనే బదిలీ చేసి, తాళ్లరాంపూర్ గౌడ కులస్తులు, దళిత గీత కార్మికులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**గ్రామ అభివృద్ధి కమిటీలపై చర్యలు తీసుకోవాలి**

గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రజలపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి కమిటీల కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపి, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న సంస్థలను నిషేధించాలని కోరారు.

**డీజీపీని కలిసిన గౌడ సంఘాల ప్రతినిధులు**

తాళ్లరాంపూర్ ఘటనపై రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారికి ఇటీవల ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. సమస్య తన దృష్టికి ఇంతవరకు రాలేదని, పూర్తి వివరాలు తెప్పించుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చినందుకు పోలీసు ఉన్నతాధికారికి కృతజ్ఞతలు తెలిపారు.
అయితే అనంతరం స్థానిక పోలీసు అధికారుల నుంచి కేసులను ఉపసంహరించుకుని రాజీ పడాలని ఒత్తిడి, బెదిరింపులు వస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

**న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం**

తాళ్లరాంపూర్ బాధితులకు న్యాయం జరిగే వరకు దశలవారీగా ఆందోళనలు చేపడతామని తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు. దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ సంఘాలు, ప్రతిపక్ష రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాన్ని విస్తరిస్తామని తెలిపారు.ఈ వ్యవహారంపై రాష్ట్ర, జాతీయ మానవ హక్కుల సంస్థలకు ఫిర్యాదు చేయడంతోపాటు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ప్రకటించారు. తాళ్లరాంపూర్‌లో సాంఘిక బహిష్కరణ, దాడుల ఆరోపణలపై ప్రజాస్వామికవాదులు, సామాజిక సంఘాలు స్పందించి బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, మోకుదెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శులు రాగుల సిద్ధిరాములు గౌడ్, కొండాపురం బాలరాజ్ గౌడ్, న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఏవీ బాలేశం గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, కేసరి ఆంజనేయులు గౌడ్, ముత్యం నర్సింలు గౌడ్, రాగుల కిరణ్ కుమార్ గౌడ్, రవీందర్ గౌడ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ జిల్లా ఆసుపత్రిని నందు అవుట్ పోస్ట్ సెంటర్ను రిబ్బన్ కటింగ్ చేసి ఓపెన్ చేసిన బోధన్ ఏసీపీ శ్రీనివాస్..






**ప్రజా జ్యోతి బోధన్ అక్టోబర్ 4**.. బోధన్ పట్టణంలోని బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు అవుట్ పోస్ట్ సెంటర్ను బోధన్ ఎసిపి శ్రీనివాస్ గారి తో మరియు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో పోలీసు అవుట్ పోస్ట్ సెంటర్ ను ప్రారంభించారు ప్రజల సౌఖర్యార్థం కోసం అవుట్ పోస్ట్ 24. గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమం లో బోధన్ ఎస్హెచ్ఓ వెంకటనారాయణ వెంకశ్రీ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సై రామ్ రహీమ్ డాక్టర్ రాహుల్ మరియు హాస్పిటల్ సిబ్బంది, పోలీస్ స్టాఫ్ సెంటర్ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బోధన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ పాల్గొన్నారు

**మార్కెట్లు**

## ఈ వారం మార్కెట్లు ఉత్కంఠభరితం!

ఈ రోజు నుంచి భారతీయ స్టాక్ మార్కెట్లు వివిధ కారణాల వల్ల చంచలంగా ఉండే అవకాశం ఉంది. పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

**ముఖ్య కారణాలు**

- RBI పాలసీ నిర్ణయం (అక్టోబర్ 7)
- TCS సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలు
- ముడి చమురు ధరలు $100 పైగా
- గ్లోబల్ బాండ్ ఈల్డ్స్ పెరుగుదల
- రూపాయి బలహీనత




## RBI పాలసీ నిర్ణయం అక్టోబర్ 7 కీలకం

రేట్లపై RBI తీసుకునే నిర్ణయం మార్కెట్ల దిశను నిర్ణయించనుంది. ద్రవ్యోల్బణం పరిస్థితి, గ్లోబల్ ఆర్థిక అనిశ్చితి, వృద్ధి అంచనాలను పరిగణనలోకి తీసుకుని సెంట్రల్ బ్యాంక్ నిర్ణయం తీసుకోనుంది.

> RBI నిర్ణయం తర్వాత మార్కెట్లలో భారీ చలనం చూడవచ్చు.




**ఇండియన్ ఈక్విటీ మార్కెట్లు**

## ఎనిమిదో వారంలో కూడా నష్టాలు

భారతీయ ఈక్విటీ మార్కెట్లు వరుసగా ఎనిమిదో వారం కూడా క్షీణించాయి.

- సెన్సెక్స్ : 1,986.04 పాయింట్లు (2.68%) తగ్గింది
- నిఫ్టీ : 718.55 పాయింట్లు (3.10%) తగ్గింది

## ముడి చమురు ధరలు $100 పైగా

**గ్లోబల్ ఒత్తిడితో భారత మార్కెట్లపై ప్రభావం**




- ముడి చమురు ధరలు బ్యారెల్‌కు $100 పైగా కొనసాగుతున్నాయి.
- గ్లోబల్ బాండ్ ఈల్డ్స్ పెరుగుదలతో పెట్టుబడిదారులలో అప్రమత్తత.
- రూపాయి బలహీనత విదేశీ పెట్టుబడులపై ఒత్తిడి పెంచుతుంది.

## బిజినెస్

## ఐఏఎఫ్ కాంట్రాక్టు లభిస్తే.. భారత్‌లో విమానాల తయారీ!



**వాషింగ్టన్/దిల్లీ:** భారత వాయుసేన (ఐఏఎఫ్) కోసం మధ్య తరహా రవాణా విమానాల సరఫరా కాంట్రాక్ట్ కనుక తమకు లభిస్తే, భారత్‌లో తమ ఉత్పత్తి సామర్థ్యాలను మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని అమెరికా దిగ్గజ సంస్థ లాక్‌హీడ్ మార్టిన్ సీనియర్ అధికారి వెల్లడించారు. 60 మధ్య తరహా రవాణా విమానాలు కొనుగోలు చేసేందుకు 10.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.లక్ష కోట్ల) అంచనా వ్యయంతో, మనదేశం ఆగస్టులో టెండర్ జారీ చేసింది. ఈ కాంట్రాక్ట్ కోసం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్), మహీంద్రా గ్రూప్, అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), రిలయన్స్ డిఫెన్స్ సంస్థలు పోటీలో ఉన్నాయి. ఈ భారతీయ సంస్థలు అంతర్జాతీయ విమాన తయారీ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుని, ఈ ప్రాజెక్టు బిడ్డింగ్‌లో పాల్గొంటున్నాయి.

**హైదరాబాద్‌లో ఇప్పటికే**

లాక్‌హీడ్ మార్టిన్‌కు టీఏఎస్ఎల్‌తో దీర్ఘకాలంగా భాగస్వామ్యం ఉంది. హైదరాబాద్–వడోదరలో టాటాతో కలిసి సంయుక్తంగా నెలకొల్పిన టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఏరోస్ట్రక్చర్స్ లిమిటెడ్ (టీఎల్ఎంఏఎల్) ప్లాంట్లున్నాయి. సీ–130జే విమానాలకు వివిధ విడిభాగాలు, వెనుక భాగంలోని నిర్మాణాలను తయారు చేస్తున్నట్లు లాక్‌హీడ్ మార్టిన్ గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ – స్ట్రాటజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాన్ టెన్నీ తెలిపారు. కొత్త ఆర్డర్ లభిస్తే ఈ సామర్థ్యాన్ని మరింత విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. విమానాల తయారీతో పాటు ఇతర కార్యకలాపాలు కూడా భారత్‌లోనే జరిగేలా చూస్తామన్నారు. లాక్‌హీడ్ మార్టిన్ ప్రతిపాదన ప్రకారం మొత్తం 60 విమానాల్లో 12 విమానాలను పూర్తిగా సిద్ధం చేసిన స్థితిలో భారత్‌కు అందిస్తారు. మిగిలిన 48 విమానాలను భారత్‌లోనే తయారు చేస్తామని కంపెనీ ప్రతిపాదించింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఇప్పటికే వినియోగిస్తున్న 12 సీ–130జే విమానాలను కూడా అధునాతన కాన్ఫిగరేషన్‌కు అప్‌గ్రేడ్ చేస్తామనీ లాక్‌హీడ్ మార్టిన్ ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన అమలైతే, ఐఏఎఫ్ వద్ద ఒకే రకమైన అధునాతన కాన్ఫిగరేషన్ కలిగిన మొత్తం 72 విమానాలుంటాయి. ప్రస్తుతం ఐఏఎఫ్ వినియోగిస్తున్న సీ–130జే విమానాలు ఇప్పటివరకు 58,000కు పైగా విమాన ప్రయాణ గంటలను పూర్తి చేశాయి. లద్దాఖ్‌లోని అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ఇవి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. నేపాల్‌లో వరదల సమయంలో సహాయక చర్యలు, 2023లో సూడాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించే ఆపరేషన్ వంటి కీలక మిషన్లలో ఈ విమానాలను ఉపయోగించారు.

# ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ మధ్య తేడా ఏంటి?

**రిజిస్ట్రేషన్**

మీరు ఏదైనా స్థిరాస్తి కొన్నప్పుడు ప్రభుత్వం వద్ద నమోదు ద్వారా చట్టబద్ధంగా దాని యాజమాన్య హక్కుల్ని బదిలీ చేసుకోవడం అవసరం. కేవలం కొన్నదేగాక, మీకు వారసత్వంగా వచ్చినా, బహుమతి రూపం లో అందినా, వీలునామా ద్వారా సంక్రమించినా ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ప్రాపర్టీ యజమాని బదిలీ చేస్తే తప్ప.. మీరు సదరు ఆస్తికి యజమాని కాలేరుమరి. ఇక ఆస్తి విలువ రూ.100 దాటితే భారతీయ రిజిస్ట్రేషన్ చట్టం–1908లోని సెక్షన్ 17 కింద ఆ ఆస్తిని రిజిస్టర్ చేయించాల్సిందే. సేల్ డీడ్, వీలునామా, గిఫ్ట్ డీడ్ తదితర యాజమాన్య ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్ ఇతర గుర్తింపు పత్రాలు ఇందుకు అవసరమవుతాయి. స్థిరాస్తి ఎక్కడ ఉన్నదో ఆ పరిధిలోని సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్‌లో సాక్షుల సమక్షంలో కొన్నవారు, అమ్మినవారు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. అయితే పేర్కొన్న రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీలను చెల్లించాల్సి ఉంటుంది.

**మ్యూటేషన్**

ప్రభుత్వ భూ రెవిన్యూ రికార్డుల్లో ఆస్తి యజమాని పేరును మార్చడమే మ్యూటేషన్ ప్రక్రియ. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ పూర్తయ్యాకే మ్యూటేషన్‌కు వీలుంటుంది. సంబంధిత పత్రాలను సమర్పించి, మ్యూటేషన్ ఫీజు చెల్లిస్తే స్థానిక మున్సిపల్ కార్యాలయాల్లో పని జరుగుతుంది. ఆస్తి పన్ను, నీరు, విద్యుత్తు, గ్యాస్ కనెక్షన్ల కోసం కూడా ఇది తప్పనిసరి.




తర్వాత రోజుల్లో కొన్న ఆస్తిని తిరిగి అమ్ముకోవాలన్నా ఈ మ్యూటేషన్ ముఖ్యం. పైగా ఈ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌లు ఆస్తుల తగాదాలనూ నివారించగలవు.

## ఈఎంఐలు భారం కానున్నాయా? ఆర్‌బీఐ వడ్డీ రేట్లు పెంచే ఛాన్స్

**ముంబయి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలకమైన రెపోరేటును పెంచే అవకాశం ఉంది. అక్టోబర్ నెల ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోరేటును 0.25 శాతం మేర పెంచుతూ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు, బ్యాంకర్లు అభిప్రాయపడుతున్నారు. పశ్చిమాసియాలో అనిశ్చిత పరిస్థితుల కారణంగా నెలకొన్న ద్రవ్యోల్బణ భయాలకు తోడు, ఇతర కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు సవరిస్తుండడమే ఇందుక్కారణమని పేర్కొంటున్నారు. ఒకవేళ విశ్లేషకులు ఊహించినట్లే ఆర్‌బీఐ వడ్డీ రేట్లు సవరిస్తే.. రెపోరేటుతో ముడిపడి ఉన్న గృహ, వాహన రుణాలు ప్రియం కానున్నాయి. ఆ మేర నెలవారీ చెల్లించే ఈఎంఐలు భారం కానున్నాయి. 2023 ఫిబ్రవరిలో చివరిసారిగా ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచింది. దీంతో అప్పట్లో రెపోరేటు 6.50 శాతానికి చేరింది. ఆపై 2023–24లో స్థిరంగా కొనసాగించింది. 2025లో వరుసగా వడ్డీ రేట్లు తగ్గించిన ఆర్‌బీఐ.. పశ్చిమాసియా పరిస్థితుల నేపథ్యంలో స్థిరంగా కొనసాగిస్తోంది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉంది. అక్టోబర్ నెలకు సంబంధించిన ఎంపీసీ భేటీలో రెపోరేటుపై నిర్ణయం తీసుకోనుంది. బుధవారం నిర్ణయం వెలువడనుంది.

**పాత ప్రీమియం కార్లను కొనేద్దాం**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులతో సమానంగా ఆర్‌బీఐ కూడా వడ్డీ రేట్లు సవరించవచ్చని పలువురు ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వృద్ధి ఊపందుకోవడం వంటివి ఇందుకు కారణాలని చెబుతున్నారు. ముఖ్యంగా పశ్చిమాసియాలో మరోసారరి ఉద్రిక్తతలు తలెత్తడం వల్ల ఇంధనం, కమొడిటీ ధరలు పెరుగుతున్నాయని, దీనివల్ల మరోసారి రెపోరేటు పెంచొచ్చని అభిప్రాయపడుతున్నారు. పీటీఐ నిర్వహించిన పోల్‌లో మెజారిటీ ఆర్థిక నిపుణులు ఇదే తరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. అయితే, మరోసారి స్టేటస్ కో కొనసాగించే




అవకాశమూ లేకపోలేదని మరో ఆర్థికవేత్త అభిప్రాయపడ్డారు. డిమాండ్ ఆధారిత ద్రవ్యోల్బణం ఇంకా ఊపందుకోని కారణంగా మరికొంతకాలం వేచి చూసే ధోరణిని ఆర్‌బీఐ అవలంబించొచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు.

# ఖతార్‌లో కలుద్దాం..

## అట్టహాసంగా ముగిసిన ఆసియా గేమ్స్

**నగోయా (జపాన్) :** రెండు వారాల పాటు వేలాది మంది ఆసియా క్రీడాకారుల హోరాహోరీ పోరాటాలకు వేదికగా నిలిచిన 20వ ఆసియా గేమ్స్‌కు తెరపడింది. నగోయాలోని మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం 90 నిమిషాల పాటు సాగిన ముగింపు వేడుకలు కనువిందు చేశాయి. ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) అధ్యక్షుడు షేక్ జోఆన్ బిన్ హమద్ అల్ థానీ క్రీడలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఓసీఏ పతాకాన్ని 2030 ఎడిషన్‌కు ఆతిథ్యం ఇచ్చే ఖతార్‌లోని దోహా నగర ప్రతినిధులకు అధికారికంగా అందజేశారు. ఖతార్ హైజంప్ దిగ్గజం ముతాజ్ బార్షిమ్ నుంచి ఈక్వెస్ట్రియన్ రైడర్ జాసిమ్ అల్ కువారీ ఆసియాడ్ పతాకాన్ని స్వీకరించాడు.ముగింపు వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన అథ్లెట్ల పరేడ్‌లో భారత ట్రాప్ షూటర్ నీరూ ధండా త్రివర్ణ పతాకాన్ని చేతిలో పట్టుకుని ముందు నడిచింది. తెలుపు, నీలం రంగు దుస్తులు ధరించిన సుమారు 30 మంది భారత అథ్లెట్లు, అధికారులు ఈ మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్నారు. 'వన్ ఆసియా' అనే ఇతివృత్తంతో రూపొందించిన వేదికపై జపాన్ సాంప్రదాయ 'బొన్–ఒడోరి' నృత్యాలు, 'మత్సుకెన్ సాంబా2' ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



**ఆరంభ లోపాలను దాటి**

ఈసారి ఆసియా క్రీడల నిర్వహణలో జపాన్ భిన్నమైన వ్యూహాన్ని అనుసరించింది. భారీ ఖర్చులతో ప్రత్యేకంగా అథ్లెట్స్ విలేజ్‌లు, కొత్త స్టేడియంలు నిర్మించకుండా.. అందుబాటులో ఉన్న వేదికలు, తాత్కాలిక నిర్మాణాలతో తక్కువ ఖర్చుతో క్రీడలను నిర్వహించింది. ఆరంభంలో హోటల్ వసతి సమస్యలు, రవాణా ఆలస్యం, అక్రిడిటేషన్ గందరగోళం ఎదురైనప్పటికీ.. నిర్వాహకులు త్వరగానే లోపాలను సరిదిద్ది పోటీలను విజయవంతంగా ముగించారు. 45 దేశాల నుంచి దాదాపు 11 వేల మంది అథ్లెట్లు పాల్గొన్న పోటీల్లో 54 ప్రపంచ రికార్డులు, 89 ఆసియా రికార్డులు బ్రేక్ అవడంతో ఈ ఆసియాడ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది.

## డివిలియర్స్ విధ్వంసం.. విండీస్‌పై సౌతాఫ్రికా భారీ స్కోరు



వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2026 టోర్నీలో భాగంగా వెస్టిండీస్ చాంపియన్స్‌తో జరుగుతున్న టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా చాంపియన్స్ భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ ఏబీ డివిలియర్స్ (39 బంతుల్లో 70; 4 ఫోర్లు, 5 సిక్సర్లు), ఓపెనర్ రిచర్డ్ లెవీ (39 బంతుల్లో 87; 5 ఫోర్లు, 8 సిక్సర్లు) భారీ అర్ధశతకాలతో విధ్వంసం సృష్టించారు. వీరిద్దరి బీభత్సం ధాటికి సౌతాఫ్రికా చాంపియన్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. చివర్లో సారెల్ ఎర్వీ (23) ధాటిగా ఆడాడు. వెస్టిండీస్ చాంపియన్స్ బౌలర్లలో దేవ్ మొహమ్మద్ రెండు వికెట్లు తీయగా, ఫిడెల్ ఎడ్వర్డ్స్, రెయాడ్ ఎమ్రిట్, డ్వేన్ బ్రావో తలా ఒక వికెట్ తీశారు. ముందుగా రిచర్డ్ లెవీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానం హోరెత్తించాడు. అగ్నికి వాయువు తోడైనట్లు లెవీకి డివిలియర్స్ జత కలవడంతో స్కోరుబోర్డు ఉరకలెత్తింది. ఈ ఇద్దరు రెండో వికెట్‌కు 42 బంతుల్లోనే 104 పరుగులు సాధించి సౌతాఫ్రికా భారీ స్కోరుకు బాటలు వేశారు. లెవీ ఔటైనప్పటికీ, సారెల్ ఎర్వీతో కలిసి డివిలియర్స్ జట్టు స్కోరును 200 దాటించాడు.

## స్పోర్ట్స్

## ముకేష్ వికెట్ల వేట.. 30వసారి 'ఇరానీ' విజేతగా రెస్టాఫ్ ఇండియా..!



భారత వన్డే జట్టులో చోటు కోల్పోయిన రిషభ్ పంత్ దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటాడు. ఆటగాడిగా ధనాధన్ బ్యాటింగ్‌తో అలరించే పంత్ ఈసారి కెప్టెన్‌గా రెస్టాఫ్ ఇండియా(=వర్ నాట ×అఎఖు)కు టైటిల్ అందించాడు. ఇరానీ కప్ (×తీుఖఅఆ జబజూ) ఫైనల్లో ముకేశ్ కుమార్(2–84, 33–6) ఎనిమిది వికెట్లతో విరచుకుపడగా.. పంత్ సారథ్యంలోని రెస్టాఫ్ ఇండియా 167 పరుగుల తేడాతో జమ్ము కశ్మీర్‌ను ఓడించింది. దాంతో రికార్డు స్థాయిలో ముప్పయ్యోసారి ట్రోఫీని ముద్దాడింది. ఇరానీ ట్రోఫీ 2026–27 ఫైనల్లో రెస్టాఫ్ ఇండియా అదరగొట్టింది. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ సనత్ సాంగ్వన్(55) అర్ధ శతకంతో శుభారంభమివ్వగా.. స్మరణ్ రవిచంద్రరన్(135) సూపర్ సెంచరీతో కదం తొక్కాడు. అనంతరం 279 పరుగుల ఛేదనలో జమ్ము కశ్మీర్ బ్యాటర్లను పేసర్ ముకేశ్ కుమార్ (2–84, 33–6) వణికించాడు. బుల్లెట్ బంతులతో నిప్పులు చెరిగిన ముకేశ్ ఏకంగా ఆరుగుని ఔట్ చేసి ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బతీశాడు. దాంతో.. జమ్ము 111 రన్స్‌కే కుప్పకూలింది. ఆల్‌రౌండ్ షోతో కనబరిచి 167 పరుగుల తేడాతో గెలుపొందిన రెస్టాఫ్ ఇండియా 30వ సారి ఈ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది. తద్వారా జట్టుకు ట్రోఫీ కట్టబెట్టిన రెండో వికెట్ కీపర్‌గా పంత్ గుర్తింపు సాధించాడు. ఖతర్నాక్ శతకంతో విజయంలో భాగమైన స్మరణ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.



# విశ్వక్‌సేన్ 'కల్ట్' విడుదల అప్పుడే

విశ్వక్‌సేన్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కల్ట్'. తారక్ సినిమా పతాకంపై సందీప్ కాకరాల భారీ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్‌ని పూర్తి చేసుకున్నది. హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో నిర్మించిన భారీసెట్‌లో వందలాది మోడల్స్‌తో 40–50 రోజుల పాటు జరిగిన కీలక సన్నివేశాల చిత్రీకరణతో షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు. భారతీయ భాషలతోపాటు విదేశీ భాషల్లో కూడా ఈ సినిమాను విడుదల చేస్తున్నామని, ఈనెల 30న ప్రపంచవ్యాప్తంగా 'కల్ట్' విడుదల కానున్నదని మేకర్స్ చెప్పారు. గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి మురళీశర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, తారక్ పొన్నప్ప, ప్రజ్ఞ ఇతరపాత్రధారులు. ఈచిత్రానికి మాటలు: తరుణ్‌భాస్కర్, సౌండ్ డిజైన్: 'యానిమల్'ఫేం సచిన్.

# మట్టితో మమేకమైన కూలీ కథ

హీరో శర్వానంద్ నటిస్తున్న ఇంటెన్స్ పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్‌నంది దర్శకుడు. కేకే రాధామోహన్ నిర్మాత. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకున్నది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా ఈసినిమా టీజర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. గ్రామీణ జానపద శైలిలో సాగే వాయిస్ ఓవర్‌తో టీజర్ మొదలైంది. బొగ్గుల గుట్ట అనే గ్రామాన్ని అక్కడి నాగరికతనూ, పగలు, ప్రతీకారాలు, భక్తి, మూఢ విశ్వాసాల నేపథ్యంలో టీజర్ సాగింది. శర్వా రఫ్ అండ్ రగ్డ్ లుక్‌లో మట్టితో మమేకమైన ఓ సాధారణ కూలీగా కనిపించారు. అనుపమ పరమేశ్వరన్ పాత్ర కూడా సీరియస్ మోడ్‌లో ఆసక్తిని రేకెత్తించేలా ఉన్నది. 1960ల ప్రారంభంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో సాగే ఈ కథను దర్శకుడు సంపత్‌నంది ఎంతో సహజంగా, నేటివిటితో తెరకెక్కిస్తున్నట్టు టీజర్ చెబుతున్నది. రా, ఇంటెన్స్, రూటెడ్ ప్రపంచాన్ని టీజర్ ఆవిష్కరించింది. డింపుల్ హయాతీ మరో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిశోర్‌కుమార్ అరోకియా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



# ఓ వైపు శాంతం మరోవైపు రౌద్రం

ప్రస్తుతం సాయిపల్లవికి మహర్దశ నడుస్తున్నది. ఒక కథానాయికగా దేశవ్యాప్తంగా తిరుగులేని గుర్తింపు రావడం అరుదైన విషయం. అన్ని భాషలకు చెందిన ప్రేక్షకులూ తమ హీరోయిన్‌గా ఓన్ చేసుకోవడం ఈ మధ్య సాయిపల్లవి విషయంలోనే జరిగిందని చెప్పక తప్పదు. వచ్చే నెలలో రెండు వారాల తేడాతో ఆమె సినిమాలు రాబోతున్నాయి. వాటిలో మొదటిది నితీష్ తివారీ 'రామాయణ: పార్ట్ 1'. ఈ పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యంలో సాయిపల్లవి సీతామహాసాధ్విగా కనిపించనున్నారు. సరిగ్గా ఈ సినిమా విడుదలైన రెండు వారాలకు, అంటే.. నవంబర్ 20న ధనుష్ హీరోగా రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఓం: చాప్టర్ 1' విడుదల కానున్నది. ఇందులో సాయిపల్లవిది కీలకమైన పాత్ర. యాక్షన్, ఎమోషన్స్‌తో ఆమె పాత్ర సాగుతుందని సమాచారం. రెండు వారాల గ్యాప్‌తో రెండు పొంతన లేని పాత్రల ద్వారా ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని సాయిపల్లవి పంచనున్నదని సినీవర్గాలు అంటున్నాయి. ఈ ప్రయత్నాలు రెండూ ఫలిస్తే.. సాయిపల్లవి క్రేజ్ దేశవ్యాప్తంగా మరింత పెరగడం ఖాయమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.






# 'చకోర' ఓ అమ్మ చెప్పిన కథ

శ్రవణ్, మలైకా టి వాసుపల్ జంటగా నటించిన చిత్రం 'చకోర -- లూనార్ లవ్ బర్డ్'. మంగా శ్రీనివాస్ దర్శకుడు. చింతాడ హేమారావు నిర్మాత. అక్టోబర్ 9న సినిమా థియేట్రికల్ రిలీజ్ కానున్నది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ వైజాగ్‌లో జరిగింది. ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'ఇదొక అమ్మ చెప్పిన ప్రేమకథ. కేవలం వర్షపునీళ్లతోనే దాహం తీర్చుకునే విశిష్టమైన పక్షి చకోర. ఆ పక్షిలాగే మనం కూడా స్వచ్ఛమైన పేమ కోసమే వేచి చూడాలని, అలాగే.. చకోర పక్షికి జాబిల్లిని చేరాలని కోరిక. దాని కోసం అలుపెరగకుండా ప్రయాణిస్తుంది. ఆ ప్రయత్నంలోనే మరణిస్తుంది. మనం కూడా చకోర పక్షిలా లక్ష్యాన్ని చేరుకునేందుకు అవిశ్రాంతంగా శ్రమించాలని ఈ సినిమా ద్వారా చెబుతున్నాం' అని దర్శకుడు మంగా శ్రీనివాస్ అన్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల హీరోహీరోయిన్లు శ్రవణ్, మలైకా ఆనందం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందం అంతా మాట్లాడారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967